

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

## వీధి వ్యాపారులు పీఎం స్వానిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : మెప్మా పీడీ కిరణ్ కుమార్





**గూడూరు,పెన్ పవర్ , జూలై,22 :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. కిరణ్ కుమార్ సూచించారు. గూడూరు మున్సిపాలిటీ పరిధిలో పీఎం స్వానిధి రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన పలు బ్యాంకులను సందర్శించి అధికారులు, వీధి వ్యాపారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాలుగు బ్యాంకుల ద్వారా 194 మంది లబ్ధిదారులకు రూ.29.10 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల్లో ఈ మొత్తం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కానుందని చెప్పారు. అలాగే, పీఎం స్వానిధి, పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ వంటి పథకాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని చిన్న వ్యాపారాలను ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ కాంతయ్య, సీఓలు, డీఈఓ ఉష, టీఎల్ఎఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మైనార్టీ కార్యాలయంలో నాయకులను కలిసిన బూదూరు గురవయ్య





**గూడూరు, పెన్ పవర్,జూలై, 22 :** గూడూరు పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యాలయాన్ని పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త బూదూరు గురవయ్య సందర్శించి మైనార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు గురవయ్యకు శాలువాతో ఘనంగా సత్కరించి తమ మద్దతు తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్ మైనార్టీ నాయకులను గురవయ్యకు పరిచయం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, జిల్లా కార్యదర్శి రఫి, నియోజకవర్గ అధ్యక్షుడు జలీల్, నాయకులు సయ్యద్ అల్తాఫ్, షేక్ బాబు, యస్దాని, అబ్దుల్లా, మస్తాన్, ఇమ్రాన్, షన్ను, సబీల్, ఉమర్, మజహర్, వలి, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాన్ని యధావిధిగా కొనసాగించాలి

### అఖిల పక్ష నాయకుల డిమాండ్





**గూడూరు, పెన్ పవర్, జూలై,22 :** కోట డా.బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని అఖిల పక్ష నాయకులు జి.శశి కుమార్, వై. సునీల్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిల పక్ష నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జి. శశి కుమార్, వై. సునీల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఎంతో మంది ఉన్నతికి తోడ్పడిన కోట అంబేద్కర్ గురుకుల పాఠశాలను సెంటర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మూసివేయడం దారుణమన్నారు.. సుమారు 600 మంది విద్యార్థుల భవిష్యత్ గందరగోళం అయిందన్నారు. సెంటర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కు అవసరమైన కొత్త భవనాలు, ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాలను కేటాయించే ఆలోచన చేయాలని కోరారు. తరలింపు నేపథ్యంలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, తల్లి దండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని తెలిపారు. అనంతరం అఖిల పక్ష నాయకులు జడ్డా వెంకటరమణయ్య, డాక్టర్ రామకృష్ణరావు మాట్లాడుతూ ఎస్సీ గురుకుల పాఠశాలను సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ నెపంతో ఎత్తి వేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు వలన వందల మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రజా, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇకనైనా మేల్కొని ప్రత్యక్ష పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి యధావిధిగా గురుకుల పాఠశాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు జమాలుల్లా, సివిఆర్ కుమార్, భాస్కర్ గౌడ్, వేగూరు విజయ్ కుమార్, నారాయణ, రమేష్, గోపి, ఎల్.వి. సుబ్బయ్య, వెంకటేశ్వర్లు రాజు, షఫీ మౌలానా, ఫయాజ్, ఇబ్రహీం, వేమయ్య, అంకయ్య, హిదాయతుల్లా, ఇబ్రహీం మౌలానా, మస్తానయ్య, రిజ్వాన్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి 7 వార్డు లో విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫారం ఏర్పాటు



**బుచ్చిరెడ్డిపాలె పెన్ పవర్ జులై 22 :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని 7వ వార్డు ఖాజనగర్ ప్రాంతంలో కరెంట్ లోడ్ సమస్య తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పర్యటించిన సమయంలో ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన అధికారులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫర్ ని ఏర్పాటు చేశారు. ఎప్పటినుండో ఉన్న సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు, టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఓట్లు పోతాయన్న ఆందోళన వద్దు

తొట్టంబేడు: తమ ఓట్లు పోతాయని ఎవరూ ఆందోళన చెందొద్దని తొట్టంబేడు డిప్యూటీ తహసీల్దార్ జీవన్ కుమార్ తెలిపారు. మండలంలోని పూడి పంచాయతీలో బతికి ఉన్న ఒక మహిళ చనిపోయినట్లు ఓటరు జాబితాలో పేర్కొన్నారు. దీనిపై సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన తహసీల్దార్ భారతి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ జీవన్ కుమార్‌ను ఆదేశించారు. ఆయన గ్రామానికి వెళ్లి పోలింగ్ స్టేషన్ 263కు సంబంధించిన బీఎల్ఏల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎం.మునమ్మ పేరుతో ఇద్దరు ఉన్నారని తెలిపారు. వారిలో ఒకరికి 66 ఏళ్లు, మరొకరికి 54 ఏళ్లు ఉన్నాయని, 66 ఏళ్లున్న ఉన్నవారి వివరాలు మరణించిన వారి జాబితాలో ఉన్నాయని తెలిపారు. 54 ఏళ్ల వయస్సు ఉన్నవారు ప్రస్తుతం యాక్టివ్ ఓటర్‌గా ఉన్నారని వివరణ ఇచ్చారు. ఎవరి ఓటునూ తొలగించలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వీఆర్వో (బీఎల్‌వో) భాగ్యశ్రీ, ఎలక్షన్ ఆపరేటర్ సురేష్, వీఆర్ఏలు హరి, శివ, టీడీపీ బీఎల్ఏ ప్రభాకర్, వైఎస్ఆర్‌సీపీ బీఎల్ఏ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, మేధావులపై దాడులు దారుణం

### భారత రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా





**గూడూరు, పెన్ పవర్, జూలై,22 :** సీజేపీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి అమానుషమని భారత రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా ఢిల్లీలో నిరసన చేస్తున్న యువకులపై విచక్షణా రహితంగా దాడులు చేయడం బీజేపీ పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనమన్నారు. విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సీజేపీ నిరసనలకు సంఘీభావం తెలిపారు. యువతను నిర్లక్ష్యం చేసిన, అణగ దొక్కాలని చూసిన యే ప్రభుత్వాలు మనుగడ సాధించిన దాఖలాలు లేవన్నారు. దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఈడ్చుకెళ్లిన, యువతులను సైతం దుస్తులు చినిగిపోయేలా దాడి చేసిన పోలీసుల వైఖరిని, కేంద్ర పాలకుల పైశాచిక వైఖరిని యావత్ భారత దేశం సామాజిక మాధ్యమాలలో చూశారన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని నిరవధిక నిరాహారదీక్షకు పూనుకున్న సోనమ్ వాంగ్ చుక్ దీక్షను భగ్నం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక సభ్యులు నాసిన భాస్కర్ గౌడ్, జెడ్డా వెంకటరమణయ్య, వేగూరు విజయ్ కుమార్, ఎల్వీ. సుబ్బయ్య, సీవీఆర్. కుమార్, షేక్ జమాలుల్లా, జీ. శశి కుమార్, సునీల్, రమేష్, నారాయణ, షఫీ మౌలానా, నాయకుల ఫయాజ్, ఇబ్రహీం, వేమయ్య, అంకయ్య, హిదాయతుల్లా, ఇబ్రహీం మౌలానా, వెంకటేశ్వర్లు రాజు, గోపి, మస్తానయ్య, రిజ్వాన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ క్రీడల్లో పెడన విద్యార్థి ప్రతిభ

### రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం



**పెడన పెన్ పవర్ జూలై 22 :** అగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పారడైజ్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష, పీఎం శ్రీ, రాష్ట్ర సహిత విద్య విభాగం సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ మీట్ ఫర్ సిడబ్ల్యూఎస్ఎన్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో కృష్ణా జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కప్‌ను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పెడన మండలం దిరిశవల్లి గ్రామానికి చెందిన మూరాల రోహిత్ (శ్రీ విజయానంద కళాశాల, సీఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి) షాట్‌పుట్ సబ్‌జూనియర్ బాలుర విభాగంలో మూడో స్థానం సాధించి కాంస్య పతకాన్ని అందుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన రోహిత్‌కు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. భరణి, సమగ్ర శిక్ష ఏఎస్పీడీ కె. రవీంద్రనాథ్ రెడ్డి, ఏపీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి వి. రామస్వామి, డాక్టర్ జి. లక్ష్మీ, సమగ్ర శిక్ష సహిత విద్య అధికారి నరసింహ తదితరులు పతకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. రోహిత్ విజయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి యూ.వి. సుబ్బారావు, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆర్. కుముదిని సింగ్, జిల్లా సహిత విద్య సమన్వయకర్త కళ్ళేపల్లి ఏడుకొండలు, ఎంఈవో–1 ఎన్. సలోమి, ఎంఈవో–2 వై.వి. హరనాథ్, శ్రీ విజయానంద కళాశాల ప్రిన్సిపాల్ టి. మధుసూదనరావు, ఐఈఆర్పీ అబ్దుల్ హమీద్ తదితరులు అభినందించారు.దివ్యాంగ విద్యార్థులు కూడా అవకాశాలు కల్పిస్తే రాష్ట్రస్థాయిలో రాణించగలరని రోహిత్ మరోసారి నిరూపించాడని వారు ప్రశంసించారు.

## ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల జయంతి నిర్వహణ

**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 22 :** పట్టణంలోని జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో ప్రముఖ అభ్యుదయ కవి, సినీ గేయకవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆస్థాన కవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రముఖ సాహితీవేత్త డా. పి.వి. సుబ్బారావు మాట్లాడుతూ అభ్యుదయ భావజాలాన్ని శాంతియుత కవిత్వం ద్వారా ప్రజలకు చేరవేసిన మహాకవి దాశరథి అని పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి బొంత అజయ్ బాబు మాట్లాడుతూ అగ్నిధార, రుద్రవీణ వంటి అభ్యుదయ కవితా సంపుటాలను వెలువరించి తెలుగు సాహితీ ప్రపంచంలో దాశరథి శాశ్వత స్థానం సంపాదించుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో



గార్డ్స్ ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సిద్ధాంతి కరిముల్లా, షేక్ బాజీ, చుక్క విన్సెంట్ పాల్, చెవుల సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ అధికారి డి. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముమ్మర దర్యాప్తు

నాగలాపురం: పిచ్చాటూరు మండలం సిద్దిరాజు కండ్రిగ పంచాయతీ అగ్రహారంలో మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు ఇంట్లో మంగళవారం భారీ చోరీ జరిగింది. దీనిపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. పుత్తూరు డీఎస్పీ రవికుమార్ ఆదేశాల మేరకు పుత్తూరు సీఐ రవీంద్ర, పిచ్చాటూరు ఎస్ఐ రాఘవేంద్ర, తిరుపతి క్లూస్ టీం బుధవారం ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఇంట్లోని సీసీటీవీ పుటేజీని పరిశీలించి ఇంటి యజమాని జయచంద్ర నాయుడు, పని మనిషి సహా అందరినీ విచారించారు. వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. సీసీటీవీ పుటేజీ ఆధారంగా నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.

## మత్స్యకారుల సమస్యపై సమావేశం వాయిదా

తడ: పులికాట్ సరస్సులో చేపల వేటపై ఆంధ్ర, తమిళనాడు జాలర్ల మధ్య తరచూ ఘర్షణ జరుగుతోంది. ఈ వివాదాల పరిష్కారం కోసం ఆంధ్ర, తమిళనాడు సరిహద్దు జిల్లాల? ఉన్నతాధికారులు గురువారం తడలో నిర్వహించ తలపెట్టిన సమావేశం వాయిదా పడింది. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చొరవతో తిరువళ్లూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి జిల్లా ఎస్పీ, ఇతర ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టారు. దీనికి తిరువళ్లూరు అధికారులు సమ్మతించారు. బుధవారం సాయంత్రం తమిళనాడులో అత్యవసర సమావేశం ఉండడంతో అధికారులు రావడం లేదన్న సమాచారం అందజేశారు. దీంతో సమావేశం వాయిదా పడినట్టు స్థానిక అధికారులు ప్రకటించారు. గతంలో జరిగిన గొడవలకు సంబందించిన కేసులో ఆంధ్రా పరిధిలోని మత్స్యకారులు పదేళ్లుగా తిరువళ్లూరు కోర్టుకు తిరుగుతున్నారు. ఇరు రాష్ట్రాల అధికారుల సమావేశం జరిగితే తమ దీర్ఘకాల సమస్యలు పరిష్కారమవుతాయని ఎదురు చూసిన జాలర్లకు నిరాశ ఎదురైంది.

# చంద్రబాబు నాయకత్వ ఆవశ్యకతను శ్రేణులు గుర్తించాలి : ప్రత్తిపాటి

### 25 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయితే.. ఊహకందని అభివృద్ధి, సంక్షేమం ప్రజల సొంతమవుతుంది. గొడ్డలిపార్టీని ప్రజల ఆలోచనల్లో లేకుండా చేయడమే కూటమిశ్రేణుల ప్రధాన లక్ష్యం.

**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 22 :** రెండేళ్ల కూటమి విజయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే. ప్రతి ఎన్నికలో విజయం సునాయాసమే అవుతుందని, మనందరి ఏకైక లక్ష్యం స్థానిక సమరంలో తిరుగులేని విజయం సాధించడమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పార్టీ శ్రేణులకు సూచించారు. మిత్రధర్మంలో భాగంగా, పార్టీ ఆదేశాలకు లోబడి కొన్నిసందర్భాల్లో శ్రేణులు త్యాగాలకు సిద్ధపడక తప్పదన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన టీడీపీ క్లస్టర్, యూనిట్ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశంలో పాల్గొన్న ఆయన.. భవిష్యత్ లక్ష్యాలపై పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

**మన నాయకుడి సమర్థత, అనుభవమే రాష్ట్రానికి, మనకు మేలు చేస్తుంది :** మన నాయకుడి సమర్థత, అనుభవమే రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోందనే వాస్తవాన్ని పార్టీ శ్రేణులు తమ మైండ్ లోకి ఎక్కించుకోవాలని, అప్పుడే అసంతృప్తి, అసమ్మతి, వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా ప్రజల మనసుల్ని గెలవగలమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, ధైర్యంగా వైసీపీని ఎదుర్కొన్నవారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తాయన్నారు. తనకు, రాష్ట్రానికి ఎన్నిసమస్యలున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకోసం రెట్టింపు ఉత్సాహంతో కష్టపడుతున్నారని, ఆయన నాయకత్వంలో మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే, ప్రజలు ఎప్పుడూ కూటమిపక్షానే ఉంటారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నానన్న ఆయన.. గతంలో కంటే ఎక్కువగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమానికి శ్రేణులతో పాటు, తాను కష్టపడుతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. 25 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయితే.. చంద్రబాబు కష్టం ఫలిస్తుందని, ఊహకందని అభివృద్ధి, సంక్షేమం ప్రజల సొంతమవుతుందన్నారు.



చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నందునే గతంలో విభజన సమస్యలైనా, ఇప్పుడు జగన్ విధ్వంస ప్రభావమైనా రాష్ట్రంపై, ప్రజలపై పడలేదని ప్రత్తిపాటి తెలిపారు. సవాళ్లు, సంక్షోభాల్ని అధిగమించడంలో మన నాయకుడిని మించిన వారు లేరని ఆయన స్పష్టంచేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి స్థానంలో ఉండటాన్ని మించిన గౌరవం, గుర్తింపు మరొకటి లేదని, దానివల్లే ప్రజలతో పాటు, మనం సంతోషంగా, ప్రశాంతంగా జీవించగలుగుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజల మనసులు గెలిస్తే.. ఎన్నికల్లో మన విజయం సునాయాసమే :** గొడ్డలిపార్టీని ప్రజల ఆలోచనల నుంచి దూరం చేసి, రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ విజయాల్ని వారికి చేరువ చేయడమే శ్రేణుల ప్రధాన కర్తవ్యమని, ఈ లక్ష్యాన్ని సాధిస్తే, స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం సునాయాసం అవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం.. విజయాలు సాధించడం టీడీపీకి వ్యసనంగా మారుతుందన్నారు. 27 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి ప్రచారంలో పార్టీ శ్రేణులు ప్రజలకు చేరువ కావాలని, కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం వల్ల కలిగే ప్రయోజనాల్ని వారికి అర్థమయ్యేలా వివరించాలని ప్రత్తిపాటి సూచించారు. బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జులు, కేఎస్ఎస్ లు, గతంలో చేసిన సూపర్-6 ప్రచారాన్ని మించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో కష్టపడాలన్నారు. రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఎన్నడూ చూడని పురోగతి సాధించామని, అభివృద్ధి వికేంద్రీకరణకు సరైన నిర్వచనం చెప్పామని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో మనం చేసిన మంచిని చెప్పుకోలేకే ఓడిపోయామని, 2019లో టీడీపీ గెలిచి ఉంటే.. వైసీపీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. 2014-19లో తాను నియోజకవర్గానికి సాధించినన్ని నిధులు.. అప్పట్లో కుప్పానికి కూడా సమకూరలేదన్నారు. 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే అందరికీ న్యాయం జరుగుతుందని, మన ఐక్యతే మన బలమనే నిజాన్ని మూడు పార్టీల శ్రేణులు గుర్తెరిగి ముందుకు సాగాలని ప్రత్తిపాటి దిశానిర్దేశం చేశారు. సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు కోడె హనుమంతరావు, నల్లమోతు హరిబాబు, గంగా శ్రీనివాసరావు, మరేళ్ళ అప్పారావు, మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, గుంజి శ్రీనివాసరావు, సొరెడ్డి, అమర రమాదేవి, ఇనగంటి జగదీష్, పిల్లి కోటేశ్వరరావు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో రైతులకు వ్యవసాయ సలహాలు



**గూడూరు పెన్ పవర్ జులై 22 :** గూడూరు మండలం లేళ్ళగరువు గ్రామంలో రైతులకు వరి సాగులో మెలుకువలును ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, డా.డి.సుధారాణి, సీనియర్ శాస్త్రవేత్త తెలియజేసారు,అధిపతి తక్కువ నీటి లభ్యత ఉండే ప్రాంతాల్లో వరికి బదులు పప్పుధాన్యాల పంటలు సాగు చేయాలని, వర్షపు నీటిని నిల్వ చేసేలా ఫార్మ్ పాండ్లను ఏర్పాటు చేయడం. సూక్ష్మ నీటి సాగు పాటించడం గురించి వివరించారు అలానే వ్యవసాయ సాంకేతిక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎల్నినో ప్రభావ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను అంచనా వేసి సాగులో అప్రమత్తంగా ఉండాలన్నారు.తక్కువ పెట్టుబడి తో సాగు చేయాలి అని అధికంగా పెట్టుబడి పెట్టి నష్టపోవద్దు అని తెలియజేసారు, వాతావరణం కి అనుకూలంగా వయ్యవసాయ పద్ధతులు మార్చుకోవాలి అని తెలియజేసారు.మచిలీపట్నం ఞాణూా చీ. రమాదేవి గారు క్రాప్ ఇన్సూరెన్స్ గురించి తెలియజేసారు వరికి ఎకరాకు 830 రూపాయలు కట్టి పంటకు ఇన్సూరెన్స్ చేపించుకోవాలి అని తెలియజేసారు ఞాబస్ట్రర్15 చివరి తారీకు క్రాప్ ఇన్సూరెన్స్ కి. డా.బి.నవీన్, ఏడీఏ రమా దేవి, శివరామకృష్ణ మండల వ్యవసాయ అధికారి, ఞాఞా శిరీష మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతు రక్షణే లక్ష్యం.. "పొలం పిలుస్తోంది"తో అవగాహన




**పెడన పెన్ పవర్ జూలై 22 :** పెడన మండలంలోని కాకర్లమూడి, జింజేరు గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల బీమా పథకం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరీత్యాలు, అనూహ్య పరిస్థితుల వల్ల పంట నష్టపోయే అవకాశాలు ఉన్నందున ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా పథకం కింద ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి తమ పంటను బీమా చేసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ (పంట నమోదు) పూర్తి చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, నష్టపరిహారం, బీమా క్లెయిమ్‌లు సకాలంలో అందుతాయని వివరించారు.కాకర్లమూడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కుమార్ బాబు, లింగం నాగరాజు పాల్గొని రైతులకు పంటల నమోదు, బీమా విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జింజేరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు రహమతుల్లా, ఏపీ సీఎన్ఎఫ్ స్టాఫ్ వినుకొండ పాల్గొని రైతులకు సహజ వ్యవసాయం, పంటల నమోదు, పంటల బీమా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులందరూ పంటల బీమా, పంట నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# వేరుశెనగ పంటను పరిశీలించిన వైఎస్సార్‌సీపీ నేతలు

### రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**చీరాల, పెన్ పవర్, జూలై 22 :** చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు పిట్టువారిపాలెం, గవినివారిపాలెం, బుర్లవారిపాలెం పంచాయతీల పరిధిలో సాగు చేసిన వేరుశెనగ పంట పొలాలను వైఎస్సార్‌సీపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పంట పూర్తిగా ఎర్రబడిపోయి ఆకులు ఎండిపోవడంతో పాటు మొక్కలు చనిపోతున్నాయని, గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా 40 నుంచి 50 బస్తాల వరకు దిగుబడి వచ్చే పొలాల్లో ఈసారి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు. అలాగే, వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటివరకు పంట పొలాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించలేదని, పంటను ఎలా కాపాడుకోవాలో ఎలాంటి సలహాలు ఇవ్వలేదని రైతులు ఆరోపించారు. వెంటనే వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పొలాలను పరిశీలించి, శాస్త్రీయ సూచనలు అందించి పంటను రక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. మండుటెండల్లో కష్టపడి సాగు చేస్తున్న రైతుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, వారికి అండగా నిలిచి తగిన సహాయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ రైతు విభాగం అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి, దేవ సహాయం, గండూరి వెంకట్రావు తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# 15 శాతం వార్షిక వృద్ధి రేటు సాధనకు అన్ని శాఖలు సమష్టిగా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

**విజయవాడ, పెన్ పవర్,జూలై 22 :** విజయవాడ కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా స్థూల దేశీయోత్పత్తి , మండల అభివృద్ధి అంశాలపై జిల్లాస్థాయి అధికారులకు సామర్థ్య పెంపుపై ఒకరోజు కార్యశాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ మాట్లాడుతూ, 2024--25 ఆర్థిక సంవత్సరంలో రూ.93,112 కోట్లుగా ఉన్న జిల్లా జీడీపీని 2028--29 నాటికి రూ.1.64 లక్షల కోట్లకు పెంచే లక్ష్యంతో అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి ఏడాది 15 శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటు నమోదు చేసేలా శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. జిల్లాలో ఉన్న సహజ వనరులు, మానవ వనరులు, భౌగోళిక అనుకూలతలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి మాత్రమే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా వరి, మిర్చి, పత్తి, చెరకు వంటి పంటలకు ఫుడ్ ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్, ఎగుమతుల ద్వారా అదనపు విలువను జోడించే పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ యూనిట్లతో అనుసంధానం చేయడం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు జిల్లా జీడీపీలో వ్యవసాయ రంగం వాటా కూడా గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. 2024--25 గణాంకాల ప్రకారం జిల్లాలో సేవారంగం రూ.57,027 కోట్లు (66.2 శాతం), పరిశ్రమల రంగం రూ.18,394 కోట్లు (21.4 శాతం), వ్యవసాయ అనుబంధ రంగాలు రూ.10,700 కోట్లు (12.4 శాతం) జీడీపీలో వాటా కలిగి ఉన్నాయని కలెక్టర్ వివరించారు. సేవారంగం,




పారిశ్రామిక రంగాలను మరింత విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ముఖ్యంగా విజయవాడలో ఉన్న వాణిజ్య అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. యువతకు నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు కల్పించాలి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా జిల్లా ఆర్థికాభివృద్ధికి బలం చేకూరుతుందన్నారు. డిగ్రీ పూర్తి చేసిన యువతను సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేందుకు ప్రోత్సహించాలని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. హోటల్స్, రెస్టారెంట్లు, వాణిజ్య రంగంలో అపార అవకాశాలు విజయవాడ నగరానికి రోజూ పెద్ద ఎత్తున ప్రజలు రావడం వల్ల హోటల్స్, రెస్టారెంట్లు, వాణిజ్య రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ రంగాల్లో నాణ్యమైన సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పర్యాటక అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఆదాయం మరింత పెంచుకోవచ్చన్నారు. 2011 జనగణన ప్రకారం జిల్లా జనాభా 22.18 లక్షలు, అక్షరాస్యత 75.18 శాతంగా నమోదైందని కలెక్టర్ తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వర్గాలకు విద్యావకాశాలు మరింత విస్తరించి మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో స్థానిక వనరులు, అభివృద్ధి అవకాశాలు, ప్రజల అవసరాలను గుర్తించి జీడీడీపీ , జీఎండీపీ ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వివిధ శాఖల సమన్వయం, డేటా ఆధారిత ప్రణాళికలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ద్వారా జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జీడీడీపీ, జీఎండీపీపై సమగ్ర శిక్షణ గ్రామీణాభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించి అమలు చేయడంలో అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిక్షణలో స్థానిక వనరుల వినియోగం, వివిధ శాఖల సమన్వయం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, డేటా ఆధారిత ప్రణాళికలు, ప్రాక్టికల్ అమలు విధానాలపై పహ్లే ఇండియా ఫౌండేషన్ రూపొందించిన నమూనాలను మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాసన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక శాఖ జాయింట్ డైరెక్టర్ అనుపమ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డీవీ శివరామ ప్రసాద్, మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాసన్, పహ్లే ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పుటూరు హోమియో వైద్యశాలకు నూతన భవనం నిర్మించాలి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ వినతి

**ఉప్పుటూరు, పెన్ పవర్, జూలై 22 :** ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాలకు నూతన భవనం నిర్మించి, ల్యాబ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ బుధవారం పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాలలో ప్రస్తుతం రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రతిరోజూ సగటున 30 మందికి పైగా రోగులు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, బాపట్ల, చీరాల తదితర ప్రాంతాల నుంచి చికిత్స కోసం వస్తున్నారని చెప్పారు. పెరుగుతున్న రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన ఆస్పత్రి భవనంతో పాటు ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే మరింత మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని వివరించారు. వినతిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెంటనే ఉప్పుటూరు



ప్రభుత్వ హోమియో వైద్యశాల నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ పర్చూరు మండలానికి మంచి హోమియో వైద్యుడు లభించారని, డాక్టర్ దాసరి చంద్రశేఖర్ నిబద్ధతతో ప్రజలకు సేవలందిస్తున్నారని, ఆయన చేస్తున్న సేవల గురించి తనకు నిరంతరం సమాచారం వస్తోందని ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే తపనతో పలుమార్లు తనను కలిసి సమస్యలను వివరించారని పేర్కొంటూ గ్రామస్తుల సమక్షంలో ఆయనను అభినందించారు. గ్రామస్తులు కూడా ఆస్పత్రి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మువ్వ ఆంజనేయులు, పాలేరు సుబ్బయ్య, పాలేరు శ్రీనివాసరావు, పాలేరు గోపి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్లపాడు లో ఘనంగా 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం.



**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 22 :** ఎడ్లపాడు: మండలంలోని తుర్లపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎం. నగేష్ మాట్లాడుతూ, పత్తిలో అంతర పంటగా నాలుగు వరుసల పత్తికి ఒక వరుస కంది సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయంతో పాటు పురుగుల ఉద్ధృతినితగ్గించవచ్చని తెలిపారు. రబీలో శనగ వేసే రైతులు ఆ ముందు కాలంలో తక్కువ కాలపరిమితి గల సజ్జ, రాగులు, కొర్రలు వంటి పంటలు సాగు చేసి అదనపు లాభాలు పొందాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎ. హరిప్రసాద్ మాట్లాడుతూ కౌలు రైతులందరూ విధిగా కౌలు కార్డులు పొందాలని, సాగు చేసిన పంటలను ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని కోరారు. అలాగే పత్తి రైతులు జూలై 31 లోపు తప్పకుండా పంటల బీమా చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కాంతారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట వేద పాఠశాలలో ఘనంగా జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం.





**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 22 :** స్థానిక వేద పాఠశాలలో బుధవారం జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల ద్వారా జాతీయ పతాక విశిష్టతను,జెండా చరిత్రాత్మక నేపథ్యాన్ని అందరికీ వివరించారు. ఈ వేడుకల్లో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ మన జాతీయ జెండాలోని రంగుల ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. కాషాయం త్యాగానికి, తెలుపు శాంతికి, ఆకుపచ్చ సమృద్ధికి ప్రతీకలని తెలిపారు. అలాగే, జెండా మధ్యలో ఉండే 24 ఆకుల నీలిరంగు అశోక్ చక్రం మన జెండా ప్రత్యేకతను మరింత ఇనుమడింపజేస్తుందని కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి డేవిడ్, స్నేహల్ సీఈఓ శామ్యూల్ రాజ్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి తదితరులువిద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు.మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య తెలుగువార కావడం తెలుగు జాతి మొత్తానికిగర్వకారణమని వారు పేర్కొన్నారు. విద్యార్థులందరూ మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# శర వేగంగా ఎన్ రెడ్ బుక్ /పవర్ చిత్రాలు చిత్రీకరణ : వెంకట రమణ పసుపులేటి





**విజయవాడ, పెన్ పవర్, జులై, 22 :** నగ్న సత్యం రెడ్ బుక్ చిత్రం క్లాప్ కొట్టి ప్రారంభించిన ఏపీ మంత్రి  కొల్లు రవీంద్ర తన కార్యక్రమం నందు యధార్థ సంఘటన లు ఆధారంగా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని నాడు రాజకీయ పరిస్తులు నేడు రాజకీయ అభివృద్ధి పరిస్థితి లు యదార్ధ సంఘటనలు ఆధారాలు తో వాస్తవాలు ప్రజలకు తెలియ చేయుటకు నిర్మిస్తున్న చిత్రం నగ్న సత్యం రెడ్ బుక్ చిత్రం అని దర్శకులు వెంకటరమణ పసుపులేటి తెలియ చేశారు నాడు/ నేడు ఏపీ అభివృద్ధి ఉచిత పథకాలు అమలు ప్రజల సమస్య లు పరిష్కారం కోసం ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వాస్తవాలని చిత్రీకరణ జరుగుతుంది ప్రజలు ఏమి కోరుకుంటున్నారు ప్రజలు కు ఏమి సమస్య లు ఉన్నాయా అని తెలియ చేయటం అభివృధి శాంతి భద్రత లు ప్రజలకు ప్రభుత్వం చేయు చున్న అభివృద్ధి చెయ్య వలసిన పనులు ప్రజలు అవసరాలు సమస్య లు ప్రభుత్వం నికి తెలియ జేయడం కొందరు మంత్రులు రెడ్ బుక్ చిత్రం పేరు చెప్పిన వెంటనే గతం లో జరిగిన యదార్ధ సంఘటనలు గుర్తు కు వచ్చి కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వ లేదు కాలయాపన చేస్తున్నారు నాడు యదార్ధ సంఘటనలు నేడు వాస్తవాలు ప్రజలకు తెలియ చేయుటకు చిత్రీకరణ కు కూడా అనుమతి ఇవ్వటం లేదు జరుగుతున్న అభివృద్ధి నీ చిత్రీకరణ కూడా అనుమతులు ఇవ్వక పోవటం గమనార్హం కనీస సమాచారము కూడా సహాయకులు మంత్రులు అధికారులు సహకరించక పోవటం విచారకరం అప్పటి వాస్తవ పరిస్థితుల్లో నేడు వాస్తవ పరిస్థితుల్లో పోలవరం ప్రాజెక్టు పనులు గురించి చిత్రీకరణకు మంత్రి  అనుమతి నిరాకరణ నేటి కి భయం మంత్రులలో ఉన్నట్టు ఉంది అందరి కంటే ధైర్యంగా ముందుకు వచ్చి నగ్న సత్యం రెడ్ బుక్ చిత్రం కు క్లాప్ కొట్టి ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర కు ధన్యవాదములు ప్రభుత్వం కు సలహా సూచన లు తెలియ చేస్తూ రాజకీయ విషయాలు యదార్ధ సంఘటనలు తో చిత్రం చిత్రీకరణ జరుగుతుంది అని తెలియ చేశారు

# బియ్యం ధరలు పెరగకుండాసహకరించాలి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ



**గుంటూరు, పెన్ పవర్,జూలై, 22 :** బియ్యం ధరలు పెరగకుండా సహకరించాలని వ్యాపారస్తులను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ కోరారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరుగుదల కనిపిస్తుండటంతో జిల్లాహౌధరల నియంత్రణ కమిటీ సమావేశము బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత పది రోజులుగా జిల్లాలో సూపర్ ఫైన్ బియ్యం ధర ఐదు రూపాయల నుండి ఆరు రూపాయల వరకు పెరిగిందని, కందిపప్పు, మినపప్పులు కూడా రెండు నుండి మూడు రూపాయలు పెరిగినట్లుగా రోజువారీ ధరల సేకరణలో తెలిసిందన్నారు. ధరల పెరుగుదలపై వ్యాపారస్తులను ఆరా తీసారు. తమిళనాడు, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల వ్యాపారులకు రాష్ట్ర రైతులు ధాన్యాన్ని అధిక ధరలకు విక్రయించడం, ఎల్ నినో ప్రభావం వలన తక్కువ వర్షపాత సూచనలున్నందున ధాన్యాన్నిహౌహౌరైతుల వద్దనే నిల్వచేసుకొని అధిక ధరలు వచ్చినప్పుడు విక్రయాలు చేయవచ్చనే భావనలో ఉండటం వలనహౌహౌమార్కెట్లో ధరల పెరుగుదల కనిపిస్తుందని వ్యాపారులు తెలిపారు. బియ్యం, కందిపప్పు ధరలలో ఇంకా పెరుగుదల కనిపిస్తే జిల్లా యంత్రాంగం స్థానిక హోల్‌సేల్ వ్యాపారస్తులు, మిల్లర్ల సహకారంతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకు వ్యాపారులు, మిల్లర్లు సహకారం సహకారం అందించాలని కోరారు. ఇతర వస్తువుల ధరలను కూడా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యాపారులు స్వలాభం కోసం ఎటువంటిహౌహౌకృత్రిమ కొరతను సృష్టించుట గాని, ధరలు అమాంతం పెంచటం గాని చేయరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,హౌజిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్లు, వివిధ నిత్యవసర వస్తువుల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# కూటమి విజయాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యతశ్రేణులదే ఎమ్మెల్యే నసీర్






**గుంటూరు, పెన్ పవర్, జులై, 22 :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అన్ని వర్గాలకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ నెల 27వ తేదీ నుంచి ఇంటింటికీ సంక్షేమ విజయాలు పేరిట ప్రజల ముంగిటకు తీసుకెళ్లబోతున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత లీడర్ నుంచి కేడర్ వరకు ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక తూర్పు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే నసీర్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమానికి నూతన అధ్యాయం లిఖించారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను అమలు చేశామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి, సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల గుమ్మం ముంగిటకే చేర్చామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా పథకాలు అందజేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం–2 పథకం, స్త్రీశక్తి పథకం, సూపర్ సిక్స్ అమలు వంటి పథకాలు సమర్థవంతంగా అమలు చేశామన్నారు. తాజాగా తల్లివందనంతో ప్రతి విద్యార్థికీ నిధులు అందించామన్నారు. లబ్ధిదారుల ఎంపికలో కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ పథకాలు చేరవ చేశామని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేస్తే కూటమి ప్రభుత్వంలో అమరావతిని ప్రపంచ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఒక్క చాన్స్ పేరిట రాష్ట్రాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి సంక్షేమ విజయాలు పేరిట ప్రతి ఇంటికీ టీడీపీ కేడర్ నుంచి లీడర్ వరకు వెళతారన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూనే సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. మై టీడీపీ యాప్ లో ఫొటోలు నమోదు చేస్తారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని, వీటిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

# బృందావన్ గార్డెన్స్ రోడ్ విస్తరణ పనుల జాప్యంపై కమిషనర్ ఆగ్రహం



**గుంటూరు, పెన్ పవర్, జులై, 22 :** బృందావన్ గార్డెన్స్ రోడ్డు విస్తరణ పనుల్లో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల సమన్వయ లోపం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రానున్న వారం రోజుల్లో పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్ విస్తరణ పనులను, ఉద్యోగ నగర్, కొరిటెపాడు పార్క్ లను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత బృందావన్ గార్డెన్స్ రోడ్డు విస్తరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల్లో పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయం లోపంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ పనులను ఇంకా ఎన్నాళ్ళు సాగదీస్తారని అధికారులను నిలదీశారు. ప్రణాళికాబద్ధంగా ఒక్కో పోర్షన్ ఆధారంగా నిర్దేశిత టార్గెట్‌తో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేసేందుకు సంబంధిత ఎలక్ట్రికల్ విభాగానికి ఇప్పటికే కార్పొరేషన్ నుండి అమౌంట్ చెల్లించామని, కాబట్టి ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. రోడ్డు ఆక్రమణలను తొలగించాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ సెక్షన్‌దేనని గుర్తు చేస్తూ, రైట్ ఆఫ్ వే పరిధిలోకి వచ్చే విస్తరణ మార్గంలో ఏ ఒక్క ఫ్లెక్సీ, సైన్ బోర్డు కానీ, ఇతర అక్రమ ఆక్రమణలు కానీ ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు.పర్యటనలో భాగంగా ఉద్యోగ నగర్ పార్క్‌ను పరిశీలించి, పిల్లలను ఆకట్టుకునేలా ఈ పార్క్‌ను 'కార్టూన్ థీమ్'తో మోడ్రన్ రీతిలో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. పార్క్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న టాయిలెట్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ తరఫున పార్క్‌ను పూర్తిగా అభివృద్ధి చేసి ఇస్తామని, తదనంతరం దాని నిరంతర నిర్వహణ బాధ్యతలను స్థానిక వాకర్స్ కమిటీ చూసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, ఉద్యోగనగర్ ప్రాంతంలోని ఓపెన్ సైట్లలో పిల్లలు ఆడుకోవడానికి అనువుగా ప్లే ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కొరిటెపాడులోని పార్క్‌ను, ప్రజల ఆరోగ్యానికి ప్రశాంతతకు ప్రాధాన్యమిస్తూ ఈ పార్క్‌ను 'యోగా థీమ్' ప్రాతిపదికన మోడల్‌గా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పార్క్ పరిసరాల్లో ఆహ్లాదకర వాతావరణం దెబ్బతినకుండా పార్క్ ఎదురుగా ఉన్న టీ స్టాళ్ళు మరియు ఇతర తాత్కాలిక ఆక్రమణలను తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. నగర సుందరీకరణ, అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పరస్పర సమన్వయంతో పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు పర్యటనలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, ఏసిపీ రెహ్మాన్, డిఈఈలు వెంకటరమణ, రమేష్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పటిష్ట కార్యాచరణతో చేప పిల్లల ఉత్పత్తి, నిల్వ

**–జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**





**విజయవాడ, పెన్ పవర్, జులై, 22:** సీఎం సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం దార్శనికతతో రాష్ట్ర వ్యాప్తంగా 103 కోట్ల చేప పిల్లల ఉత్పత్తి లక్ష్యంగా మత్స్యశాఖ శాస్త్రీయ ప్రణాళికతో చర్యలు తీసుకుంటోందని.. ఈ కార్యక్రమం ద్వారా అంతర్గత జల వనరుల్లో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరగడంతో పాటు మత్స్యకారులకు సుస్థిర జీవనోపాధి లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. ఫిష్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మత్స్యకార సహకార సంఘ ప్రతినిధులతో కలిసి తిరువూరు మండలం, ఎరుకోపాడులో క్యాప్టివ్ సీడ్ నర్సరీ చెరువులో 30 లక్షల చిరు చేప పిల్లల విడుదల, నిల్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉటుకూరు మత్స్యకార సహకార సంఘం ఆధ్వర్యంలో గంపలగూడెం మండలం, వెంగళయ్య చెరువులో కూడా మరో 30 లక్షల చిరు చేప పిల్లలను విడుదల చేసి, నిల్వ చేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారులు వివరించారు. జిల్లాలో 1.13 కోట్ల చేప పిల్లల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని.. 10 శాతం మనుగడ రేటు ఆధారంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు సుమారు 11 కోట్ల చేప స్పాన్‌ను నిల్వచేయాల్సి ఉందని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాప్టివ్ సీడ్ నర్సరీ చెరువుల్లో వదిలిన చిరు చేప పిల్లలు సుమారు 21 రోజుల్లో ఫ్రై దశకు చేరుకుంటాయని.. అనంతరం మరో రెండు నెలల్లో 80--100 మిల్లీమీటర్ల పరిమాణం గల చేప పిల్లలుగా ఎదుగుతాయన్నారు. ఈ చేప పిల్లలను ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్, మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఇతర ప్రభుత్వ జలాశయాలలో విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ శాస్త్రీయంగా జరిగే చేప పిల్లల ఉత్పత్తి, నిల్వ కార్యక్రమం ద్వారా జిల్లాలో అంతర్గత చేపల ఉత్పత్తి గణనీయంగా పెరగడంతో పాటు, ప్రభుత్వ జలాశయాల్లో చేపల లభ్యత పెరుగుతుందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ), స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధితో పాటు మత్స్యరంగ ఆదాయం పెరగడమే కాకుండా, మత్స్యకారుల జీవనోపాధి, ఆర్థిక స్థితిగతులు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా మత్స్య అధికారి సీహెచ్ సౌభాగ్య చక్రాణి, ఎఫ్‌డీవో బి.తేజశ్వి,  ఫిష్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మత్స్యకార సహకార సంఘ ప్రతినిధులు, గ్రామ మత్స్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల జీతాల విషయంలో అంత నిర్లక్ష్యం ఎందుకు సార్..!

**స్వయంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించిన నేటికీ జీతాలు చెల్లించని కారంపూడి పంచాయతీ అధికారులు**

**14 నెలలుగా జీతాల కోసం ఎదురుచూపు**

**జీతాలు ఇవ్వకుంటే ఎం తినాలి ఎలా బ్రతకాలి అంటున్న కారంపూడి పారిశుధ్య కార్మికులు**



**పెన్ పవర్ (పల్నాడు) కారంపూడి జూలై 22 :** మేజర్ పంచాయతీ కారంపూడి పారిశుధ్య సిబ్బంది జీతల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న వారి కళ్ళ నుండి కన్నీళ్లు వస్తున్నాయి కాని వారికి జీతాలు ఇద్దాం అన్నా ఆలోచన ఇక్కడ పంచాయతీ అధికారులకు తట్టడం లేదు సుమారు నెల రోజుల క్రితం జీతాలు ఇప్పించండి మహాప్రభో అంటూ కారంపూడి పారిశుధ్య కార్మికులు సిఐటియు తో కలిసి జీతాల కోసం రోడ్డెక్కి అన్నామో రామచంద్ర అంటూ నిరసన వ్యక్తం చేసారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులు చేపట్టిన జీతాల కోసం నిరసన కార్యక్రమం గురించి తెలుసుకున్న పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి కారంపూడి వచ్చి పారిశుధ్య కార్మికులతో చర్చించి రెండు మూడు రోజుల్లో పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ను పంచాయతీ అధికారులను ఆదేశించారు. స్వయంగా జిల్లా పంచాయతీ అధికారే పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించమని ఆదేశాలు జారీ చేసి సుమారు నెల రోజులు అవుతున్న ఇక్కడ పంచాయతీ అధికారులు జిల్లా అధికారి ఆదేశాలను పక్కన పెట్టి పారిశుధ్య కార్మికులకు సంబంధించి జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పవచ్చు. ఇటీవల సర్ కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు కారంపూడి పంచాయతీ కార్యదర్శి, బి.ఎల్. ఓ కాసిన్య నాయక్ ను ఎన్నికల కమిషన్ అధికారులు సస్పెండ్ చేసారు. కార్యదర్శి సస్పెండ్ అయి ఉన్నప్పటికీ జీతాల విషయంలో పంచాయతి స్పెషల్ ఆఫీసర్ ఎంపీడిఓ కూడా పంచాయతీ సిబ్బంది జీతాల విషయం పట్టించుకోవడం లేదని జీతాల కొరకు గత సోమవారం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ని కలిసిన మా బాధ అలకించే నాధులు కారువయ్యారని సిబ్బంది వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి 14 నెలలుగా జీతాలు అందక ఇబ్బంది పడుతున్న కారంపూడి పారిశుధ్య కార్మికులకు వెంటనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# సోమిరెడ్డి నివాసంలో ఎమ్మెల్యేల భేటీ

**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**

**గూడూరు,పెన్‌పవర్,జూలై22:** తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గం అల్లీపురం గ్రామంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసంలో నిర్వహించిన భోజన కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు.  ఈ సందర్భంగా పలువురు శాసనసభ్యులతో కలిసి రాష్ట్ర రాజకీయాలు, నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం పరస్పర అభిప్రాయాలు పంచుకుంటూ పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



# మైరాతో మహిళల చేతిలో ఆర్థిక లెక్కలు

**బుచ్చిరెడ్డిపాలెం జూలై 22 :** మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలు పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ మైరా యాప్ను ప్రతి మహిళ వినియోగించుకోవాలని సిఓ నర్మదా పిలుపునిచ్చారు బుచ్చిరెడ్డిపాలెం –5 సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన,,మన డబ్బులు మన లెక్కలు,, అవగాహన ర్యాలీని ఇసుక పాలెం 3 ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి ఎన్ అనురాధ అధ్యక్షురాలు ఎస్కే షకీలా కార్యదర్శి పి ప్రసన్నలక్ష్మి కోశాధికారి ఎస్కే కరీమా  ఆర్పీలు నయోమి కిరణ్మయి ప్రారంభించారు అనంతరం నర్మద  యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో సమైక్య మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు



## పరిశుభ్రమైన వార్డులు, గ్రామాలే లక్ష్యం

### చీరాలలో రెండు పారిశుధ్య ట్రాక్టర్ల ప్రారంభం



**చీరాల, పెన్ పవర్, జూలై 22:** చీరాల మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నూతనంగా కేటాయించిన రెండు పారిశుధ్య ట్రాక్టర్లను స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా, చెత్త రహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం సులభమవుతుందని, వార్డులు, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. "మన ఊరు -- మన ఆరోగ్యం" అనే సంకల్పంతో ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన చీరాలను నిర్మించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మీంచాలా సాంబశివరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, చీరాల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోగుబత్తి వెంకట సురేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఆర్ఎఫ్ రమేష్, సిద్ధి బుజ్జేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నోట్ల కేసు ఛేదించిన ఫిరంగిపురం పోలీసులు

### - ముగ్గురు అరెస్టు



**గుంటూరు, పెన్ పవర్, జూలై, 22, :** ఫిరంగిపురంలో ఈ నెల 18న నమోదైన నకిలీ నోట్ల కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ముగ్గురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నకిలీ నోట్లు తయారీకి ఉపయోగించే పరికరాలతో పాటు భారీ మొత్తంలో నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఫిరంగిపురం సీఐ భుజంగరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టి ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వాళపాడు గ్రామానికి చెందిన గంధం రామాంజనేయులు (37), గుంటూరు నిరుపేదలపేటకు చెందిన ఓర్సు వెంకట రాములు (42), ఓర్సు బాలకృష్ణ (25)లను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసింది. నిందితుల వద్ద నుంచి నకిలీ నోట్లు తయారీకి ఉపయోగించే ప్రాథమిక పరికరాలతో పాటు రూ.500 విలువ గల 53 నకిలీ కరెన్సీ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను నరసరావుపేట కోర్టులో హాజరుపరచగా, కోర్టు రిమాండ్‌కు పంపినట్లు సిఐ వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ : జిల్లాకలెక్టర్ సాయికాంత్ వర్మ

**గుంటూరు, పెన్ పవర్, జూలై, 22:** జిల్లాలోని 1,048 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 90,596 మంది విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, అభ్యసన స్థాయి, పాఠశాల అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చిస్తారు. విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రుల కోసం వివిధ పోటీలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ విద్యా కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తారు. తల్లిదండ్రులు లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ యాప్ ద్వారా తమ పిల్లల విద్యా పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు..



## సూపర్ సిక్స్ సూపర్ హిట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య

**గుంటూరు, పెన్ పవర్, జూలై 22:** గత ఎన్నికలలో చిన్న వాగ్దానాన్ని అమలుపరిచిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ది ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం రెండు విడతలుగా వేయటం జరుగుతుంది ఈ రోజు మొదట పెడతా పడినది తలలో చాలా సంతోషంగా ఉన్నారు, ముఖ్యమంత్రి కి పాలాభిషేకాలు చేస్తున్నారు, "తల్లికి వందనం" పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు విజయవంతంగా జమ. తన నలుగురు పిల్లలకు సంబంధించిన "తల్లికి వందనం" నిధులు తన భార్య ఖాతాలో జమ కావడంతో ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారుడు వి. సుబ్బారావు. ప్రతి అర్హ కుటుంబానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న మన కూటమి ప్రభుత్వం జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు



# స్వయం సమృద్ధ భారతాన్నినిర్మిస్తున్న చిరు పారిశ్రామికవేత్తలు

### - కేంద్ర ఆహార సంస్కరణ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్



**విజయవాడ, పెన్ పవర్, జులై, 22 :** కోవిడ్-19 మహమ్మారి అనంతరం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన్ మంత్రి సూక్ష్మ ఆహార సంస్కరణ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం విశేష ఫలితాలనుసాధిస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా అమలవుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా రెండు లక్షలకు పైగా సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు బ్యాంకు రుణాలు మంజూరై, లక్షలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించాయి. ఈ పథకం కింద తొలి రుణం పొందిన మధ్యప్రదేశ్‌కు చెందిన జమ్నాలాల్ పాటిదార్ ధనియాల శుద్ధి యూనిట్‌ను స్థాపించి విజయవంతమైన పారిశ్రామికవేత్తగా ఎదిగారు. అలాగే జార్ఖండ్‌కు చెందిన ఇందర్‌జీత్ సింగ్ బేకరీ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ తొలి తరం పారిశ్రామికవేత్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పీఎంఎఫ్‌ఎంఈ పథకం ద్వారా ఇప్పటివరకు రూ.20,300 కోట్లకు పైగా పెట్టుబడులు సమకూరగా, దాదాపు ఆరు లక్షల మందికి జీవనోపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. మంజూరైన రుణాల్లో సుమారు 44 శాతం మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలకు లభించడం విశేషం. అలాగే నాలుగు లక్షలకు పైగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. రుణ సహాయం మాత్రమే కాకుండా నైపుణ్య శిక్షణ, ఆధునిక సాంకేతికత, బ్రాండింగ్, మార్కెటింగ్, నాణ్యత ప్రమాణాల అమలుకు అవసరమైన సహకారాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోంది. దీంతో అసంఘటిత రంగంలోని చిన్న వ్యాపారాలు సంఘటిత ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశించి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి. స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, రైతుల పంటలకు విలువను పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిని విస్తరించడం, మహిళలు మరియు యువతను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించడం వంటి లక్ష్యాలను ఈ పథకం సమర్థవంతంగా నెరవేరుస్తోందని కేంద్ర ఆహార సంస్కరణ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్ తెలిపారు. రుణాల మంజూరుతోనే బాధ్యత ముగియదని, ప్రతి వ్యాపారం స్థిరంగా ఎదిగి మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకునేలా ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్వయం సమృద్ధ భారత నిర్మాణంలో చిరు పారిశ్రామికవేత్తల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.

## పిట్టువారిపాలెంలో ఘనంగా పోలేరమ్మ తల్లి పొంగళ్ల మహోత్సవం


### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**చీరాల, పెన్ పవర్, జూలై 22:** చీరాల నియోజకవర్గంలోని పిట్టువారిపాలెం గ్రామంలో గ్రామదేవత శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి పొంగళ్ల మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, పోలేరమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో చీరాల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టువారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్కల శ్రీను, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మించాల సాంబశివరావు, బుర్ల వెంకటరావు, బుర్ల రాంబాబు, కోటి మోహన్ కృష్ణ, పల్లబ్రోలు శ్రీనివాసరావు, నక్కల పండు, తెలబ్రోలు నాగేశ్వరరావు, బూదాటి నాగేశ్వరరావు, నాగరాజు, సత్యం, గోపి, హరిబాబు, రామకృష్ణ, అప్పారావు, గుర్రన్నతో పాటు వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

**విజయవాడ, పెన్ పవర్, జూలై, 22:** జిల్లాలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం, తల్లిదండ్రులు -- ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్--టీచర్స్ మీట్ 3.1 కార్యక్రమాన్ని జూలై 24న జిల్లాలోని 910 ప్రభుత్వ పాఠశాలల్లో పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విజయవాడ కలెక్టరేట్ చాంబర్ నుంచి బుధవారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ విద్యాశాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమ నిర్వహణపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. మెగా పీటీఎం ద్వారా పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య బలమైన అనుబంధం ఏర్పడి విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ ప్రజలు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మెగా పీటీఎంలో ప్రతి విద్యార్థి విద్యా పురోగతి, అభ్యాస సామర్థ్యం, ప్రోగ్రెస్ కార్డు, హాజరు, పరీక్షల ఫలితాలు, ప్రత్యేక ప్రతిభ, పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాలు, విద్యా నాణ్యత పెంపు చర్యలపై తల్లిదండ్రులకు పూర్తి వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని వ్యక్తిగతంగా వివరించి, తల్లిదండ్రుల సూచనలు, అభిప్రాయాలను నమోదు చేసి వాటి ఆధారంగా విద్యార్థుల అభ్యాసంలో అవసరమైన మార్పులు చేపట్టాలని ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు లీప్ యాప్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. యాప్ ద్వారా హాజరు, పరీక్షల ఫలితాలు, అభ్యాస పురోగతి తదితర వివరాలను ఎలా పరిశీలించాలో ప్రత్యక్షంగా వివరించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, విద్యా నమూనాలు, కళాఖండాలు, బోధనా--అభ్యసన సామగ్రి, వినూత్న ఆవిష్కరణలు, క్రీడా విజయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నమూనాలు తల్లిదండ్రులను ఆకట్టుకునేలా ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువుల తయారీపై విద్యార్థులను ప్రోత్సహించి వాటిని ప్రదర్శించాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధి అవసరాలు, విద్యార్థుల అభ్యాసంలో ఎదురవుతున్న సవాళ్లు, నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు "డ్రగ్స్ వద్దు బ్రో" సందేశాన్ని కార్యక్రమం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు సమర్థవంతంగా తెలియజేయాలని సూచించారు. తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా పోటీలు, పరస్పర చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే వారి సంఖ్యను ముందుగానే అంచనా వేసి, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే ఏర్పాట్లు, స్వాగత ఏర్పాట్లు, ప్రదర్శన స్టాల్స్ తదితర అంశాలను సమర్థవంతంగా సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రముఖులు, గ్రామ పెద్దలను ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వారి సహకారాన్ని పొందాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేసి మెగా పేరెంట్--టీచర్స్ మీట్ 3.1ను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆదేశించారు.



## వేటపాలెంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల నాటడం, పంపిణీ

**వేటపాలెం, పెన్ పవర్, జూలై 22 :** పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతి ఇంటా పండ్ల చెట్లను ప్రోత్సహించే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ఆధ్వర్యంలో బీబీహెచ్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో 50 జామ మొక్కల నాటడం, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రోటరీ జిల్లా 3150 గవర్నర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలో జామ మొక్కలను నాటి, విద్యార్థులు మరియు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు, కార్యదర్శి పోలకం చంద్రశేఖర్, ఖజాంచి అందే మురళి వరప్రసాద్, మాజీ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, కారంచేటి శివరామకృష్ణ, పత్తి వెంకట సుబ్బారావు, ఏ.వి. సురేష్ బాబు, బీబీహెచ్ జూనియర్ కాలేజీ కార్యదర్శి, కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు, కళాశాల ప్రిన్సిపాల్ మొలకల గంగాధరరావు, ఉపాధ్యాయులు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను పలువురు అభినందించారు.




## 26న దివ్యాంగుల క్రికెట్ ఎంపికలు

కడప వైఎస్ఆర్ సర్కిల్: అమరావతి ఇన్‌క్లూజివ్ క్రికెట్ కప్--2026 పోటీల్లో పాల్గొనే ఉమ్మడి వైఎస్సార్ జిల్లా శారీరక దివ్యాంగుల క్రికెట్ జట్టు ఎంపికలు ఈ నెల 26న కడప నగరంలోని వైఎస్ఆర్ఆర్ ఏసీఏ స్టేడియం నెట్స్‌లో జరగనున్నాయి. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా అసోసియేషన్ కన్వీనర్ మనోహర్‌రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన క్రీడాకారులు తమ సొంత క్రికెట్ కిట్‌తో పాటు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికేట్, యూడీఐడీ కార్డు జిరాక్స్ ప్రతులు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరుకావాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 9885254432 లేదా 9160008447 నంబర్లను సంప్రదించవచ్చు.

## తిరుమల ఘాట్‌లో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ

### ఆందోళన చెందుతున్న శ్రీవారి భక్తులు టీటీడీ నిఘా వ్యవస్థపై తీవ్ర విమర్శలు

తిరుమలలో పరిధిలో మరో ఘోర అపచారం చోటు చేసుకుంది. ఘాట్ రోడ్డు ఏడో మైలు వద్ద నిత్యం పూజలు అందుకునే చిన్న శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. తిరుమలలో చోటు చేసుకుంటున్న ఘటనలు చంద్రబాబు ప్రభుత్వం, టీటీడీ పాలక మండలి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ఏడో మైలు వద్ద చిన్న ఆంజనేయస్వామి విగ్రహం ఉంది. శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్ర పాలకుడిగా భావించి భక్తులు పూజలు చేస్తున్నారు. ఈ మధ్యే హనుమాన్ జయంతి రోజు టీటీడీ ఉన్నతాధికారులు ఆర్భాటంగా ఆంజనేయుడి ప్రతిమకు పెద్ద ఎత్తున పూజలు చేశారు. ప్రతి ఏటా అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. కాలినడకన వెళ్లి వచ్చే భక్తులు.. తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మార్గంలో ఉన్న ఈ చిన్న ఆంజనేయ స్వామిని వాహనాల్లో ప్రయాణించే వారు ఇక్కడ ఆగి పూజలు చేస్తుంటారు. ఈ విగ్రహాన్ని చూసే పీవీఆర్కే ప్రసాద్ పెద్ద ఆంజనేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని పెద్దలు చెబుతున్నారు. అలా నిత్య పూజలు అందుకునే చిన్న ఆంజనేయస్వామి ప్రతిమ చోరీకి గురైంది. అర్ధరాత్రి దాటాక ఓ వ్యక్తి విగ్రహాన్ని సంచిలో వేసుకుని ఎత్తుకెళ్లాడు. అత్యంత ప్రతిష్టాత్మక తిరుమల శ్రీవారి చెంతనే ఉన్న ఆంజనేయస్వామి విగ్రహానికి భద్రత లేకపోవడంపై భక్తులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చోరీకి సంబంధించి టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ పాలక మండలి, విజిలెన్స్ అధికారుల నిర్లక్ష్యంపై ధ్వజమెత్తారు.

## కోవిడ్ నియంత్రణకు చర్యలు

కడప రూరల్: కరోనా నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగంధర్ అన్నారు. ఆయన బుధవారం కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సందర్శించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్‌తో చర్చించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జ్వరం, దగ్గు, శ్వాస సంబంధిత లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.